1. పవలు పదియురెండు ఘంటలు - పాపతమోహేళి - భువనంబులు తెల్వి దేల్చి ప్ర - బోధ సుప్రభాళి = కువలయు త్రాణముకై కడపట - కుధర ముపై వ్రాలి చన - దవిలిన శోకమున ద్విజాతివి - తతి గుండెవిరాళి ॥ప్రభు॥

2. గతియించెను సంధ్యచీకటి - కారుకొనెంధాటి - మతి స్వాస్థ్యము నెడగా క్రీస్తు స - మాజప్రజాకోటి = క్షితితలాన రాజుప్రభవెలి - గెన్నొ కింతపాటి అట-మృతిభయంకరంబై వడినడి - రేయిపోయెదాటి ॥ప్రభు॥

3. తొలి జాముస్తవముజేసె విహంగమ - సంఘములలవోక కడు దీమసమున మింట చటుక్కున = దేవేగురుజుక్క జగతీమహోదయంపు చలనము - దెచ్చెవేగ బోక కనుభ్రామిక విడవేర భళీతెలవారె తూర్పురేఖ ॥ప్రభు॥

## 236 క్రీస్తు పునరాగమనము

రాజాధి రాజా రారా - రాజులకు రాజువై రారా - రాజయేసు రాజ్యమేల రారా - రవికోటితేజ యేసురారా॥

ఓ ...మేఘ వాహనంబుమీద వేగమే - ఓ.. మించు వైభవంబుతోడ వేగమే ॥రాజాధి॥

1. ఓ...భూజనంబులెల్ల తేరిచూడగా-ఓ...నీ జనంబు స్వాగతంబునీయగా = నీ రాజ్యస్థాపనంబుసేయ-భూరాజులెల్ల గూలిపోవ - భూమియాకసంబు మారిపోవ-నీ మహా ప్రభావమునవేగ ॥రాజాధి॥

2. ఆ....ఆకసమున దూత లార్భటింపగా - ఆ ...ఆదిభక్త సంఘసమేతంబుగా = ఆకసంబు మధ్యవీధిలోన - ఏకమై మహాసభజేయ - యేసునాధ! నీదు మహిమలోన - మాకదే మహానందమౌగ ॥రాజాధి॥

3. ఓ...పరమ యెరుషలేము పుణ్యసంఘమా - ఓ...గొఱియపిల్ల క్రీస్తు పుణ్యసంఘమా - పరమదూతలార! భక్తులార! పొలపోస్తులార! పెద్దలార! గొఱియపిల్ల యేసురాజుపేర - క్రొత్త గీతమెత్తి పాడరారా ॥రాజాధి॥

-ఈ.డి.నిత్యానందము

# పరిశుద్ధాత్ముడగు దేవుడు

## 237 పరిశుద్ధాత్మ స్తుతి

రా - బిలహరి తా - అట

పరిశుద్ధాత్మ నిత్యాత్మ - పరమ పావురమా =దురతేచ్ఛలను దూర- పరచు సత్యాత్మా ॥పరిశుద్ధాత్మ॥

1. నిత్యంపు వెల్గుచే - నింపు జ్ఞానాత్మ = సత్యంపు శుభ వార్త - సంధించు నాత్మ ॥పరిశుద్ధాత్మ॥

2. జీవమార్గంబున - జీవింప నేర్పి = త్రోవc దప్పిన వారి - భావంబు మార్చు ॥పరిశుద్ధాత్మ॥

3. పాపాంధకారంబుc - బాపు నీ వెలుcగుc = జూపి మింటికి నడిపి - కాపాడి మెలcగు ॥పరిశుద్ధాత్మ॥

4. భక్తుcడు శోధింపc - బడుచుండునేని = యుక్తిc దెల్పెడి సర్వ - శక్తి నీదౌను ॥పరిశుద్ధాత్మ॥

5. తిన్ననైన తెలివి - తేట నాకిమ్ము = నిన్ను సేవించెద - నిజము స్తోత్రమ్ము ॥పరిశుద్ధాత్మ॥

- బేతాళ జాన్

## 238. పరిశుద్ధాత్మకొరకు వేcడుట

రా - ముఖారి (చాయ: యేసు క్రీస్తుని గొల్వరన్న) తా - ఆది

దైవాత్మా దిగుము దాసుల పైని - నీ దయా దృష్టిc - పారజేయుము ప్రేమన్ నింపు = దేవా యాత్ముండ-దిగుము మమ్ముల - శుద్ధీకరించుము - దయారసముచే ॥దైవాత్మా॥